భారత భూభాగంలో ఏ ప్రాంతంలోనైనా సైనిక శాసనం (మార్షల్ లా) అమల్లో ఉన్నప్పుడు 3వ భాగంలో ఉన్న హక్కులు పరిమితం చేయబడతాయని ఏ ప్రకరణ పేర్కొంటుంది?
ప్రకరణ 34

13వ ప్రకరణలోని అంశాలు ఏ ప్రకరణకు వర్తించవు?
33వ ప్రకరణ

అటార్నీ జనరల్‌కు జీతభత్యాలను ఎక్కడి నుంచి చెల్లిస్తారు?
భారత సంఘటిత నిధి ద్వారా

# రాష్ట్రపతి వీటో చేయడానికి అవకాశం లేని బిల్లులు?



గ్రూప్స్ ప్రత్యేకం
జీఎస్

1. చౌరీ-చౌరా గ్రామం ఏ రాష్ట్రంలో ఉంది?
1. పంజాబ్ 2. బెంగాల్
3. బిహార్ 4. ఉత్తరప్రదేశ్

2. కింది వాటిని జతపర్చండి.

| జాబితా 1 | జాబితా 2 |
|---|---|
| 1. హిందూ మహాసభ | ఎ. 1906 |
| 2. ఇండియన్ లిబరల్ ఫెడరేషన్ | బి. 1915 |
| సి. ముస్లింలీగ్ | సి. 1916 |
| డి. హోమ్‌రూల్ లీగ్ | డి. 1918 |

పై వాటిలో సరిగా జతచేసినవి ఏవి?
1. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
2. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
3. 1-సి, 2-బి, 3-డి, 4-ఎ
4. 1-డి, 2-ఎ, 3-సి, 4-బి

3. మూల శంకర్ ఎవరి అసలు పేరు?
1. స్వామి వివేకానంద
2. పండిత నరేంద్రజీ
3. స్వామి దయానంద సరస్వతి
4. రామకృష్ణ పరమహంస

4. నరబలి ఆచారాన్ని అణచివేయడానికి ఆంగ్లేయులు ప్రయత్నించిన కారణంగా తిరుగుబాటు చేసిన గిరిజన తెగ ఏది?
1. థాడో కుకీలు 2. ఖోండులు
3. ఒరయాన్‌లు 4. నాయక్‌దాలు

5. 1857 సిపాయిల తిరుగుబాటును 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం'గా వర్ణించింది ఎవరు?
1, ఆర్.సి, మజుందార్
2. సర్ జేమ్స్ జేట్రమ్స్
3. నికల్‌సన్ 4. వి.డి. సావర్కర్

6. 'త్రి పీఠకాలు' భాగంగా కలిగిన మతం ఏది?
1. జైనమతం 2. బౌద్ధమతం
3. శైవమతం 4. అజీవక మతం

7. మొదటి తమిళ సంఘాన్ని నెలకొల్పిన వారెవరు?
1. తిరువళ్లువర్ 2. మాములనార్
3. అగస్త్యుడు 4. పరశురాముడు

8. ప్రతిపాదన (A) : భారతదేశంలో వ్యాపారం కోసం ఇంగ్లండ్‌లో బ్రిటిష్ తూర్పు ఇండియా వర్తక సంఘం స్థాపించారు.
కారణం (R): ఇంగ్లండ్‌తో వ్యాపారం ఎప్పుడు భారతదేశానికి లాభసాటిగా కొనసాగింది.
సరైన సమాధానం ఎంపిక చేయండి?
1. A, R రెండు సరైనవి. (A) (R)కు సరైన వివరణ
2. A, R రెండు సరైనవి. కాని (A) (R)కు సరైన వివరణ కాదు.
3. (A) సరైనది (R) తప్పు
4. (A) తప్పు (R) సరైనది

9. మొఘలులను ఎదిరించిన మహారాష్ట్ర వీరవనిత ఎవరు?
1. జిజియాబాయి 2. వసూబాయి
3. తారాబాయి 4. రాజసబాయి

10. 'బురద నుంచి వికసించిన పుష్పం' అని త్రిపాఠి అనే చరిత్రకారుడు ఏ రాజును ఉద్దేశించి పేర్కొన్నాడు?
1. అక్బర్ 2. శివాజీ
3. జహంగీర్ 4. షేర్షా

11. బహమనీ సుల్తానులు- విజయనగర రాజుల మధ్య సంఘర్షణ ఎవరి కాలంలో ఆరంభమైంది?
1. మొదటి హరిహర రాయ
2. మల్లికార్జున రాయ
3. మొదటి దేవరాయ
4. విరూపాక్ష రాయ

12. కింది వాటిని జతపర్చండి.
1. ఫిరోజ్ షా తుగ్లక్ ఎ. దివాన్-ఇ-ఇస్తియాఖ్
2. అల్లావుద్దీన్ ఖిల్జి బి. షహ్నాయ్-ఇ-మండి
3. ఇల్‌టుట్ మిష్ సి. పౌర సర్వీసులు
1. 1-ఎ, 2-సి, 3-బి
2. 1-బి, 2-ఎ, 3-సి
3. 1-ఎ, 2-బి, 3-సి
4. 1-సి, 2-బి, 3-ఎ

13. 'గాంధార శిల్పకళ' ఎవరి కాలంలో వృద్ధి చెందింది?
1. కుజుల కాడిఫెస్ 2. కనిష్కుడు
3. సముద్ర గుప్తుడు 4. హర్షుడు

14. 'చిత్రకార పులి' బిరుదు పొందిన పల్లవ రాజు ఎవరు?
1. మొదటి నరసింహవర్మ
2. మొదటి మహేంద్రవర్మ
3. నందివర్మ
4. రెండో నరసింహ వర్మ

15. '1919 సంస్కరణలు అసంతృప్తి, నిరాశతో పాటు సూర్యుడు లేని ఉదయం'గా ఉన్నాయని అభిప్రాయపడింది ఎవరు?
1. బాలగంగాధర్ తిలక్
2. బిపిన్ చంద్రపాల్
3. లాలా లజపతిరాయ్
4. అరవింద ఘోష్

16. రాజ్యాంగ పరిషత్‌లో వివిధ అంశాల పరిశీలనకు మొత్తం ఎన్ని కమిటీలు ఏర్పాటు చేశారు?
1. 11 2. 22 3. 33 4. 44

17. జతపర్చండి.
1. రోపార్ తవ్వకాలు ఎ) మైడి శర్మ
2. కాళీబంగన్‌లో తవ్వకాలు బి) బి.బి.లాల్, హూష్
3. లోథాల్‌లో తవ్వకాలు సి) ఎస్.ఆర్.రావు
4. కోట్‌డిజిలో తవ్వకాలు డి. ఫజల్ అహ్మద్ ఖాన్, క్యూరే
1. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
4. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి

18. కింది వాక్యాలను పరిశీలించండి.
ఎ. ప్రవేశిక అనేది మన రాజ్యాంగ తత్వాన్ని తెలుపుతుంది
బి. ప్రవేశికకు 'సామ్యవాద, లౌకిక, సమగ్రత' అనే పదాలను 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.
సి. రాజ్యాంగ ప్రవేశికకు ఆధారం నెహ్రూ ప్రవేశపెట్టిన ఆశయాలు -లక్ష్యాల తీర్మానం
పై వాటిలో సరైనవి ఏవి?
1. ఎ, బి 2. బి, సి
3. ఎ, బి, సి 4. పైవేవీ కావు

19. దృఢమైన రాజ్యాంగం అనేది?
1. అలిఖిత రాజ్యాంగం
2. సవరణను అనుమతించని రాజ్యాంగం
3. 3/4 మెజారిటీతో సవరించవలసింది
4. సాధారణ శాసన నిర్మాణానికి భిన్నమైన ప్రత్యేక కార్య విధానం

20. కింది వాటిలో సరైన వ్యాఖ్యలు ఏవి?
1. అధికరణ 18: భారతదేశంలో అనాదిగా వస్తున్న వ్యక్తుల బిరుదులు, కీర్తి చిహ్నాల నిషేధం
2. అధికరణ 7: అంటరానితనం పేరుతో వివక్ష చూపరాదు
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 1, 2 4. పైవేవీ కావు

21. కింది ఏ ఆదేశిక సూత్రం సామాజిక భావన అనే అంశాన్ని ప్రతిబింబిస్తాయి?
1. అందరికీ జీవన భృతిని కల్పించాలి
2. సంపద కేంద్రీకరణను నిషేధించి, సంపదను, వస్తువులను సమానంగా పంచాలి
3. కార్మికులకు ప్రామాణిక జీవన స్థాయిని కల్పించి తగిన విశ్రాంతి ఇవ్వాలి
4. పైవన్నీ

22. భారత పౌరుల ప్రాథమిక విధులను?
1. ప్రాథమికంగా రాజ్యాంగం సమకూరుస్తుంది
2. 44వ సవరణ ద్వారా రాజ్యాంగంలో పొందుపరిచారు
3. 42వ సవరణ ద్వారా రాజ్యాంగంలో పొందుపరిచారు
4. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా రాజ్యాంగంలో చేర్చారు

23. రాష్ట్రపతి వీటో చేయడానికి అవకాశం లేని బిల్లులు?
1. ద్రవ్య బిల్లులు
2. రాజ్యాంగ సవరణ బిల్లులు
3. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ బిల్లులు
4. పైవన్నీ

24. కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి?
'పార్లమెంట్ సమావేశంలో ఉన్నప్పుడు నల్లగొండలోని శాలి గౌరారం పోలీస్ స్టేషన్‌పై నక్సలైట్లు దాడి చేయగా పోలీసులతో పాటు, పౌరులు కూడా మరణించారు'.
కింది వాటిలో ఏ విధానం ద్వారా పై అంశాన్ని లోక్‌సభలో లేవనెత్తడానికి అవకాశం ఉంటుంది?
1. 377 రూల్ ప్రకారం చర్చ
2. సావధాన తీర్మానం
3. తక్షణ తీర్మానం
4. సంక్షిప్త సమయ చర్చ

25. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించడానికి కావల్సిన అర్హత?
1. హైకోర్టులో ఐదేళ్లు న్యాయమూర్తిగా, లేదా హైకోర్టులో పదేళ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి
2. హైకోర్టులో ఐదేళ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి
3. సుప్రీంకోర్టులో పదేళ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి
4. న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా కలిగి ఉండాలి

26. కింది వాటికి సంబంధించి ఏ విషయంలో 2000 జనవరిలో రాష్ట్రాల ఆర్థిక మంత్రుల స్టాండింగ్ కమిటీ దేశమంతటా ఒకే విధానమైన పన్ను విధించాలని సిఫారసు చేసింది?
1. విలువ ఆధారిత సుంకం
2. అమ్మకపు పన్ను
3. స్టాంపు, రిజిస్ట్రేషన్ సుంకం
4. వ్యవసాయ ఆదాయపు పన్ను

27. గ్రామ పంచాయతీ/మండల పరిషత్తు లేదా జిల్లా పరిషత్తు నిధులతో నిర్మాణాలు చేపట్టడానికి, రెండు గ్రామాలు లేదా పంచాయతీ రాజ్ సంస్థల మధ్య వచ్చే వివాదాల పరిష్కారానికి ఉమ్మడి కార్యాచరణ కమిటీలను ఏర్పాటు చేయటంలో కీలకపాత్ర పోషించేది ఎవరు?
1. మండల పరిషత్ అభివృద్ధి అధికారి
2. పంచాయతీ కార్యదర్శి
3. సర్పంచ్
4. మండల పరిషత్ ప్రెసిడెంట్

28. భారత అటార్నీ జనరల్ విధులు?
1. రాష్ట్రాల ఖర్చులు, అకౌంట్ నియంత్రణ
2. కేంద్ర ప్రభుత్వానికి న్యాయ సలహాదారుడు
3. కేంద్ర రాష్ట్రాల మధ్య వివాద పరిష్కారంలో మధ్యవర్తిగా ఉంటాడు
4. 1, 2

29. పార్టీలు - గుర్తులకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1. నేషనల్ కాంగ్రెస్ పార్టీ - గడియారం
2. కమ్యూనిస్ట్ పార్టీ - కంకి, కొడవలి
3. కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) - సుత్తి, కొడవలి
4. బహుజన సమాజ్‌వాది పార్టీ - నాగలి

30. ఎస్సీ, ఎస్టీల సంరక్షణ కోసం నియమించిన ప్రత్యేక అధికారి
1. ఎస్సీ, ఎస్టీ కమిషనర్
2. బీసీ సంక్షేమ కమిషనర్
3. సాంఘిక సంక్షేమ కమిషనర్
4. సాంఘిక సంక్షేమ, కుటుంబ నియంత్రణ ప్రత్యేక కమిషనర్

31. సంగీత వాయిద్య పరికరాలను శృతి చేయటంలో ఉపయోగించే ప్రక్రియ?
1. ప్రతి ధ్వనులను గుర్తించడం
2. ప్రతివాద కాలాన్ని గుర్తించడం
3. విస్పందనాలను గుర్తించడం
4. అనువాదాన్ని గుర్తించడం

32. కింది వాటిలో స్త్రీ స్వరం, పురుషుడి స్వరం కంటే మృదువుగా ఉండటానికి కారణమైన అంశం ఏది?
ఎ. స్త్రీ స్వరస్థాయి అధికంగా ఉండటం
బి. స్త్రీ స్వరస్థాయి స్వల్పంగా ఉండటం
సి. పురుషుడి స్వరస్థాయి అధికంగా ఉండటం
డి. పురుషుడి స్వరస్థాయి స్వల్పంగా ఉండటం
1. బి, డి 2. బి, సి
3. ఎ, సి 4. ఎ, డి

33. దృష్టి లోపాలను సవరించటంలో కింది వాటిలో సరైనది ఏది?
1. దీర్ఘదృష్టి ఉన్న వారు కుంభాకార కటకాలను వాడతారు
2. హ్రస్వదృష్టి ఉన్న వారు పుటాకార కటకాలను వాడతారు
3. హ్రస్వదృష్టి ఉన్న వారు కుంభాకార కటకాలను వాడతారు
4. 1, 2

34. ఇంద్రధనుస్సు ఏర్పడటానికి కారణం?
1. పరివర్తనం 2. వక్రీభవనం
3. వ్యాప్తి
4. పరివర్తనం, వక్రీభవనం

35. అత్యుత్తమ విద్యుత్ వాహకం?
1. వెండి 2. బంగారం
3. రాగి 4. సీసం

36. కింది వాటిలో సరైన వ్యాఖ్యను గుర్తించండి?
1.ఒక లోహపు వాహకం నిరోధం దాని మధ్య ఉన్న పొటన్షియల్ తేడాపై ఆధారపడి ఉంటుంది.
2. ఒక లోహపు వాహకం నిరోధం దానిలో ప్రవహించే విద్యుత్ ప్రవాహ దిశపై ఆధారపడి ఉంటుంది.
3. ఒక లోహపు వాహకం నిరోధం దాని పొడవుపై ఆధారపడి ఉంటుంది
4. ఒక లోహపు వాహకం నిరోధం ఉష్ణోగ్రతపై ఆధారపడి ఉంటుంది

37. దిక్సూచి ఎప్పుడూ ఉత్తర దక్షిణాలను సూచించడానికి కారణం?
1. భూమిపై ఉండే వాతావరణం
2. భూమి ఒక అయస్కాంతం లాగా పనిచేయడం
3. భూమి సూర్యుని చుట్టూ తిరగటం
4. భూమి భ్రమణం చెందడం

38. కింది వాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థం ఏది?
1. బంగారం 2. రాగి
3. నీరు 4. పైవన్నీ

39. నెమ్మదిగా జరిగే ఉష్ణప్రసార ప్రక్రియ?
1. వహనం 2. సంవహనం
3. వికిరణం
4. అన్ని ప్రక్రియల్లో ఉష్ణం ఒకే వేగంతో ప్రసారమవుతుంది

40. రహదారులను మలుపు వద్ద ఏ విధంగా నిర్మిస్తారు?
1. మలుపు తిరిగే వైపు కంటే బయటివైపు తక్కువ ఎత్తులో
2. మలుపు తిరిగే వైపు కంటే బయటివైపు ఎక్కువ ఎత్తులో
3. మలుపు తిరిగే వైపు, బయటివైపు సమాన ఎత్తులో
4. రహదారి రూపకల్పన ఎలాంటి ప్రభావాన్ని చూపించదు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4 | 2-1 | 3-3 | 4-2 |
| 5-4 | 6-2 | 7-3 | 8-3 |
| 9-3 | 10-4 | 11-1 | 12-3 |
| 13-2 | 14-2 | 15-1 | 16-2 |
| 17-2 | 18-3 | 19-4 | 20-3 |
| 21-4 | 22-3 | 23-4 | 24-2 |
| 25-1 | 26-2 | 27-1 | 28-2 |
| 29-4 | 30-1 | 31-3 | 32-4 |
| 33-4 | 34-4 | 35-1 | 36-3 |
| 37-2 | 38-2 | 39-1 | 40-2 |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639